



## ఫారెస్ట్-ప్లస్ 2.0
## హేతుబద్ధత మరియు అంచనాలు

- భారతదేశానికి అటవీ ఆధారిత వస్తువుల పెంపు ద్వారా ప్రతిష్ఠాత్మక లక్ష్యాలననుసరించి సహాయం చేయడం. మెరుగైన స్థిరమైన ప్రకృతి సహజ దృశ్య నిర్వహణ పద్ధతులను ఉపయోగించి అటవీ ఆధారిత వస్తువులు మరియు సేవల ద్వారా అభివృద్ధి చెయడం. తద్వారా భారతదేశ ప్రతిష్టాత్మక వృద్ధి లక్ష్యాలకు సహాయం చేయటం
- అడవులలో పెట్టుబడులను ఆకర్షించడానికి మరియు పర్యావరణ వ్యవస్థ సేవలను మెరుగుపరచడానికి అటవీ ఆధారిత విలువ లంకెలు మరియు ప్రోత్సాహక విధానాలను అభివృద్ధి చేయడం
- అటవీ పర్యావరణ వ్యవస్థ సేవల విలువల (పర్యావరణ, ఆర్థిక, సామాజిక, శాస్త్రీయ) అవగాహనను మరింత పెంచటం.
- సహకారక సమర్థవంతమైన, సమగ్ర అటవీ ప్రకృతి సహజ దృశ్య నిర్వహణ కోసం పర్యావరణ వ్యవస్థా విధానాన్ని ప్రోత్సహించటం.
- అటవీ ప్రకృతి సహజదృశ్య ప్రణాళిక, అమలు మరియు పర్యవేక్షణ కోసం కొత్త సాంకేతికతలు మరియు వినూత్న సాధనాలను అవలంబించటం.
- నమోదు చేయబడిన అటవీ ప్రాంతాల లోపలి వెలుపలి భూమి కోసం వినూత్న నిర్వహణతో బాటు ఆయా ప్రణాళికల తయారీకి సహాయపడటం



USAID
FROM THE AMERICAN PEOPLE

Ministry of Environment,
Forest and Climate Change

# ఫారెస్ట్-ప్లస్ 2.0
## నీరు మరియు అభివృద్ధి కోసం అడవి

ఫారెస్ట్-ప్లస్ 2.0 ప్రోగ్రామ్ గురించి మరింత సమాచారం కోసం, దయచేసి సంప్రదించండి:

**శ్రీ. నోయల్ థామస్**
అటవీ ఇన్స్పెక్టర్ జనరల్
అటవీ విధాన విభాగం,
పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల
మంత్రిత్వ శాఖ,
ఇందిరా పరివరన్ భవన్, జోర్బాగ్ రోడ్,
కొత్త డిల్లీ -110003, ఇండియా

వెబ్ సైట్: www.moef.gov.in
ఇమెయిల్: igf.fp-mef@gov.in

**శ్రీ. వర్గీస్ పాల్**
సీనియర్ అటవీ సలహాదారు
యునైటెడ్ స్టేట్స్ ఫర్ ఇంటర్నేషనల్
డెవలప్ మెంట్ అమెరికన్ ఎంబసీ, శాంతిపథ్,
చాణక్యపురి, న్యూ ఢిల్లీ-110021, ఇండియా.

వెబ్ సైట్: www.usaid.gov/india
ఇమెయిల్: vpaul@usaid.gov

**డా. ఉజ్జ్వల్ ప్రధాన్**
చీఫ్ ఆఫ్ పార్టీ, ఫారెస్ట్-ప్లస్ 2.0
3 వ అంతస్తు, 37, లింక్ రోడ్, లాజ్‌పత్
నగర్ - 3, కొత్త డిల్లీ-110024,
ఇండియా

వెబ్ సైట్: www.tetratech.com/intdev
ఇమెయిల్: ujjwal.pradhan@forestplus.org

# భారతదేశంలో అటవీ నిర్వహణను బలోపేతం చేయడం

## సందర్భం

దాదాపు 3.3 మిలియన్ కిమీ2 వరకు, ప్రపంచంలో ఏడవ అతిపెద్ద దేశం భారతదేశం. ఈ విశాల ప్రాంతమంతటా, స్థలాకృతి వైవిధ్యంతో పాటు – నాలుగు ప్రధాన పర్వత శ్రేణులు ఉన్నాయి (హిమాలయాలు, పశ్చిమ కనుమలు, తూర్పు కనుమలు, ఆరావళి పర్వతాల) తో సహా – విభిన్న వాతావరణ పరిస్థితులతో కలిపి (సగటున సంవత్సరానికి 300 నుండి 3000 మిమీ కంటే ఎక్కువ అవపాతం) భారతదేశం విబిన్న పర్యావరణ వైవిధ్యానికి ప్రసిద్ధి గాంచింది . మన దేశంలో వివిధ పర్యావరణ వ్యవస్థలు, అలాగే 16 విభిన్న రకాల అటవీ సమూహాలు ఉన్నాయి, ఈ దేశంలో 91,000 కంటే ఎక్కువ రకాల జంతువులకు మరియు 45,500 రకాల మొక్కల జాతులకు జీవానధారాన్ని ఇస్తూ 17 "మెగాడైవర్స్ దేశాలలో" ఒకటిగా నిలిచింది, ఈ భూగోళంలోని జీవవైవిధ్యాన్ని పరిశీలిస్తే భారతదేశంలోనే 60–70% ఉన్నది.

## పర్యావరణ వ్యవస్థ సేవలు మరియు అడవుల యొక్క విలువ

భారతదేశంలోని అడవుల వలన దేశ ప్రజలకు అనేక ప్రయోజనాలు లబిస్తున్నాయి, ముఖ్యంగా అడవులపై ఆధారపడిన 30 కోట్ల ప్రజలకు జీవనోపాధి అందుతున్నది, అడవుల నుంచి కలప మరియు ఇతర చెక్క ఉత్పత్తులతో సహా పర్యావరణ వ్యవస్థకు చెందిన సేవలు, కలప జాతికి చెందని అటవీ ఉత్పత్తులు, స్వచ్ఛమైన గాలి, నీరు, వాతావరణ నియంత్రణ, నేల స్థిరీకరణ, వినోదం, ఆధ్యాత్మిక విలువలు మొదలైనవి లబిస్తున్నాయి. అడవులకు చుట్టు ప్రక్కల ఉన్న సమాజాలకు ఇతర సమాజాలకు సహస్రాబ్దులుగా ఆర్థిక భద్రతను అందించిన భారతదేశం యొక్క మూలధనం "బ్యాంక్ ఖాతా" లో అడవులు ప్రధానమైనవి. 2013 లో సమావేశమైన నిపుణుల బృందం భారత దేశ అడవుల ప్రస్తుత నికర విలువ సుమారు ఆరు లక్షల డెబ్బైఎడువేల కోట్లుగా (1.7 ట్రిలియన్ డాలర్లు) అంచనా వేసింది.

ప్రకృతి సహజ మైదానాలు దృశ్యాలు అందించే చాలా ముఖ్యమైన పర్యావరణ వ్యవస్థ సేవలలో నీరు ఒకటి. ప్రపంచ నీటిలో కేవలం 4% తో, ప్రపంచ జనాభాలో 16% మందికి మరియు 18% పశువులకు నీటిని భారతదేశం అందిస్తున్నది. అందుకని నీరు చాల ఉన్నత ప్రాధాన్యతను కలిగిఉంది. 2016 సంవత్సరంలోని నదులకు చెందిన విశ్లేషణ ప్రకారం భారతదేశంలోని 400 నదులలో, 290 నదులు 70% పైగా క్లిష్టపరిస్థితిలో ఉన్నాయని నివేదించింది. ఎందుకంటే వాటిలోని నీటి ప్రవాహాలు తగ్గిపోయాయి, ఉపనదులు కూడా తగ్గిపోతున్నాయి, క్షీణించాయి, అక్రమించబడినాయి. కాలుష్యం ప్రబలంగా ఉంది, నదీతీరాలు నిర్మించబడి ఆక్రమించబడినాయి. మరియు పరీవాహక ప్రాంతాలు అడవులకు దూరమైనాయి. పెరుగుతున్న మంచినీటి కొరత వలన అడవుల ప్రాముఖ్యత పెరిగింది ఎందుకంటే పెద్ద సంఖ్యలో నీటి కుంటల వలన నదుల పుట్టుకతో నిరంతరంగా స్థిరపడతాయి..



## ఈ ప్రాజెక్ట్ యొక్క పాత్ర

భారతదేశ ఆర్థికాభివృద్ధికి పెరుగుతున్న జనాభాకు అవసరమైన వస్తువులు, సేవలనుఅందించే అడవుల సామర్థ్యం ప్రకృతి మరియు అడవులపై కూడా ఒత్తిడి ద్వారా పరిమితం చేయబడింది. ప్రకృతి సహజ మైదానాలు, పర్యావరణ వ్యవస్థల సేవలను మెరుగుపరచుకోవడం కొరకు సమిష్టి నిర్వహణ అవసరం, ముఖ్యంగా నీటికి సంబందిచిన ప్రణాళికలు, నిర్ణయ సాహకార సాధనాల ద్వారా తయారు చేసుకోవాలి.

ఈ అవసరాన్ని తీర్చటానికి ఫారెస్ట్ – ప్లస్ 2.0: నీరు మరియు అభివృద్ధి కోసం అడవి గురించి యునైటెడ్ స్టేట్స్ ఏజెన్సీ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ (USAID) మరియు భారత ప్రభుత్వ పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ వారు (MoEFCC) ఐదేళ్ల కార్యక్రమం డిసెంబం 2018లో ప్రారంభించడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమం ద్వారా పర్యావరణ వ్యవస్థ ఆధారిత అటవీ నిర్వహణ విధానాన్ని అవలంబిస్తుంది, దీని ద్వార పర్యావరణ మరియు సామాజిక ఆర్థిక స్థిరత్వంపెరుగుతుంది. ప్రతి ప్రకృతి సహజ మైదానాలలో అటవీ పర్యావరణ వ్యవస్థ సేవల గురించి లోతైన అవగాహనకు కూడా దోహదం చేస్తుంది. ఈ పరిజ్ఞానం స్థిరమైన నిర్వహణకు తోడ్పడే వ్యవస్థలు, వాటి సాధనాల అభివృద్ధి, సమతుల్యత స్థిరీకరణకు సమగ్ర ఆర్థికాభివృద్ధి అవశ్యకతలతో తోడ్పడుతుంది.

ఫారెస్ట్ –ప్లస్ 2.0 అనేది యునైటెడ్ స్టేట్స్ ఏజెన్సీ ఫర్ ఇంటర్నేషల్ డెవలప్‌మెంట్ (USAID) 2012–2017 సంవత్సరంలో విజయవంతగా నిర్వహించిన అడవులు భూ వినియోగ శాస్త్ర భాగస్వామ్య (Forest-PLUS) కార్యక్రమాన్ని అనుసరించి పనిచేస్తుంది. అడవులు భూ వినియోగ శాస్త్రానికి భాగస్వామ్యం లక్ష్యంగా ఉన్న రాష్ట్రాలలోని అటవీ శాఖలు, విద్యా, పరిశోధనా సంస్థలు, ప్రైవేట్ రంగ సంస్థలు మరియు అటవీ–ఆధారిత సంఘాలతో సన్నిహిత తోడ్పాటు, సహకారాన్ని కొనసాగిస్తుంది.

కార్యక్రమ లక్ష్యాలు:

- 1,200,000 హెక్టార్ల భూమిని మెరుగయిన యాజమాన్యం.
- పర్యావరణ వ్యవస్థల సేవలకుగాను మూడు ప్రోత్సాహక విధానాలను ఏర్పాటు చేయటం
- ఒక కోటి ఇరవై లక్షల నూతన సమగ్ర ఆర్థిక కార్యకలాపాలను నిర్వహించటం
- ఎనిమిది లక్షల కుటుంబాల లెక్కించగలిగిన ఆర్థిక ప్రయోజనాల పెరుగుదల.

**ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యాలు:**

**బహుళ సేవల కోసం అడవులను నిర్వహించడానికి సాధనాలను అభివృది చేయడం**

- నీటి ప్రవాహం మరియు నాణ్యతను పెంచడానికి అటవీ నీటిపరివాహక నిర్వహణను మెరుగుపరచడంలో సహాయపడుతుంది మరియు అటవీ–ఆధారిత ప్రజల యొక్క జీవనోపాధి అవకాశాలనూ, నైపుణ్యాన్నీ మెరుగుపరుస్తుంది.
- స్థాపించబడిన పర్యావరణ వ్యవస్థల విధానాల ఆధారంగా నమూనాలు, అటవీ నిర్వహణ ప్రణాళికల పని ప్రణాళికలు తయారు చేస్తుంది.
- వినూత్న అనువర్తనాలు సాధనాలను ఉపయోగించి అటవీ ప్రణాళిక ప్రక్రియల ఆటోమేషన్ చేయటం.

**పరపతి ఆర్థిక స్తితి కోసం ప్రోత్సాహక- ఆధారిత పరికరాలు**

- పర్యావరణ వ్యవస్థ సేవల మెరుగైన పర్యవేక్షణ మరియు మదింపు కోసం సాధనాలను అభివృద్ధి చేయడం
- ఈ సేవలను సమర్థవంతంగా అందించడానికి ప్రోత్సాహక–ఆధారిత విధానాలను ప్రదర్శించడం ఉదాహరణకు: మెరుగైనఅటవీ నిర్వహణ పద్ధతి ప్రకారం, అడవుల నుండి క్రిందికి ప్రవహించే నీటిని ఉపయోగించుకున్న పురపాలక సంస్థలు, పరిశ్రమలు పైన ఉన్న అటవీ సంఘాలకు చెల్లింపులు చేస్తుంది.


**పరిరక్షణతో ఆర్థిక అవకాశాలు ఏర్పాటు**

- అటవీ–ఆధారిత ప్రజలకు (జీవనాధార–స్థాయి జీవనోపాధి కాకుండా) ఆచరణీయమైన ఆర్థిక అవకాశాలను అందించడానికి, ప్రైవేటు రంగం నుండి పెట్టుబడులు పెట్టడానికి రూపకల్పన, పరిరక్షణ సంస్థలను ఏర్పాటు చేయడంపై దృష్టి పెట్టటం.

## ఫారెస్ట్–ప్లస్ 2.0 లోని ప్రదేశాలు


### గయ, బీహార్:

"గయ" డివిజన్ జార్ఖాండ్ సరిహద్దులో బీహార్ కు దక్షిణాన ఉన్న ఒక ముఖ్యమైన బౌద్ధ తీర్థయాత్ర స్థలం. ఈ డివిజన్‌లో గయ మరియు జెహానాబాద్ జిల్లాలు ఉన్నాయి. ఇది సహజ అటవీ ప్రాంతం, ఉష్ణమండల పొడిఆకురాల్చేది చాలా తక్కువ. ఈ డివిజన్‌లో "గౌతమ బుద్ధ వన్యప్రాణుల అభయారణ్యం" ఉంది. అడవులలో లభించే కలపకానటువంటి అటవీ ఉత్పత్తులైన బీడి ఆకు, మారేడు, ఇప్ప, ఉసిరి మరియు మొర్రి చెట్లు ఉన్నాయి. ఫాల్గు, మోర్హార్ధ, పైమార్ సహా చోటానాగ్పూర్ ప్రాంతం నుండి ఉద్భవించిన అనేక నదులు "గయ" గుండా ప్రవహిస్తున్నాయి. ఈ ప్రదేశం జన సాంద్రతతో కూడి ఉంది. ఇక్కడి ప్రధాన వృత్తి వ్యవసాయం.




### తిరువనంతపురం, కేరళ:

తిరువనంతపురం ప్రకృతి సహజ దృశ్యం కేరళ రాష్ట్రంలోని దక్షిణ కోన దగ్గర ఉంది, దీనిలో రెండు అటవీ విభాగాలున్నాయి. తిరువనంతపురం ప్రాదేశిక (TTR) తిరువనంతపురం వైల్డ్ లైఫ్ (TWL). తిరువనంతపురం ఎక్కువగా ఉష్ణమండల సతత హరిత మరియు పాక్షిక సతత హరిత రకం అడవిని కలిగి ఉంది. పశ్చిమ కనుమలలో భాగంగాఉన్న దీనిలో చాలా ఎక్కువ స్థానికత మరియు అనూహ్యంగా అధిక జీవవైవిధ్యం ఉంది. ఈ ప్రదేశం గొప్ప జీవవైవిధ్యానికి సూచికగా ఉంది, ఈ ప్రాంతం సింహం తోక కోతి, కొండ గొర్రె మరియు నీలగిరి కొండ ముచ్చుతో సహా అంతరించిపోతున్న జాతులతో కూడుకొని ఉంది. ఇక్కడ నెయ్యర్, కరమన మరియు వామనాపురం అనే మూడు నదులు ఉన్నాయి.




### మెదక్, తెలంగాణ:

మెదక్ అటవీ విభాగం మెదక్ జిల్లాలో ఉంది మరియు ఇది తెలంగాణలో పడమర భాగంలో ఉంది. ఈ డివిజనులో ఉష్ణమండల పొడి ఆకురాల్చే అడవుల రకాలు ఉన్నాయి. ఈ డివిజన్ లో "పోచారం వన్యప్రాణుల అభయారణ్యం" జీవ వైవిధ్యానికి ప్రాముఖ్యత కలిగి ఉంది. టేకు, ఇప్ప మరియు డాల్బెర్జియా వంటి అధిక విలువైన చెట్ల జాతులు ఉన్నాయి, వీటితో పాటు వేప, ఉసిరి, సీతాఫలాలు ఇంకా కొన్ని ఔషధ మొక్కలతో సహా కలపేతర కాని అటవీ ఉత్పత్తుల ప్రదేశాలు ఉన్నాయి. మంజీరా నది, దాని ఉపనదులతో అటవీ వనరుల స్థావరాన్ని కలిగి ఒక ముఖ్యమైన పరీవాహక ప్రాంతంతో ఉంది.

